# ఎడారి పువ్వులు

## ఎస్. కల్యాణ సుందరీ జగన్నాథ్

క్రూర నరములు గలిగియుండియు
కరహీనునిచే జిక్కినాడు
పట్టుబడెనని శోకహీనుడు
చూచి నవ్వ చిత్రముగాదు.

ఎవ్వరది ? ఓహో నీవా అబ్బాయి ? ఏం కథ. దారితప్పి వచ్చేవు ? ఇతరెవ్వరూ నీ కూడా !

...............

అల్లాగా, క్రొత్త అల్లుడన్నమాట మన ఊరికి. మరి బంతేది ?

...............

అయ్యో పాపం. ఎల్లా తెలిసిందో దాని కాలు, నోరులేని జీవి. మరి రెండో ఎద్దు కోసం ఊళ్ళోకి పంపించారా ? ముందర ఇల్లా లోపలికిరండి. ఎండ. కూర్చోండి. ఇదిగో అమ్మాయి, అదీ తొట్టి, ఆ దావ ఇల్లా తెయ్యి.

...............

సరి, సరి, ఈ లోపుగా నా రాగాలు విని పించినాయి ? నాటకంగాని, ఏదో పాత కాలపు పాటువు. కప్ప, పాము, ఓరే, వీళ్ళ కుచరిత్రలనుకున్నాం. అసలామాటకొస్తే ఎప్పుడు ఏది కోవిపిబడ్డా, అది అప్రయత్నంగా నోటికి వస్తూనే ఉంటుంది. అదొకపిచ్చి నాకు. అసలు, చిన్నతనంలో మా తండ్రి గారిని ఎదిరించి, ఇల్లు వదిలిపెట్టి, దక్కా రావడానికికూడా, ఈ నాటకాల పిచ్చే కారణం.

అబ్బబ్బా! పిల్లలూ, అల్లరిచెయ్యకండ్రా. వీళ్ళకి ఎండా లేదు వానా లేదు.

...............

నిమ్మళంగా అంటారేం ? మండిపోతూంటే. ఎండలు. కొత్త మజ్జిగ పుచ్చుకుంటారా ?

...........

అమ్మాయిలూ, ఏమిటా పొలికేకలు ? అసలు వీళ్ళ అల్లరివల్లనే నిద్రలేచేను.

ఓయ్ ఓయ్ అని అరవడం—ఈ స్వరం మాకు కొంగుతుందిగదూ, అప్రతిధ్వనిని అమ్మాయ్ వయ్యం అని పారిపోవడమూ ను. మళ్లా రావడం. మళ్లా అదే వరస మరీ అనుగ్రహం ఒకటి. ఆకారం కొత్త తప్పిందా. కొయ్యబారు. పోయిన సంవత్సరం వరదలకి, నాకు నుయ్యి కాగాలేక అప్పటిలోపున్నాను. విగ్రహం నీళ్ళల్లో మునిగి ఉండిపోయి ముక్కు మొఖం చిరిగిచితికిపోయాయ్. ఆఆకారంచూచి మరీ భయపడతారు ఈ చిన్నవాళ్లు, అల్లరికి. చూడండి ఆ పడుక్కున్న దానిని ఎల్లా కప్పుకున్నాడో. పాపంఅది పెద్దదయిపోయిందా, నిద్రపోనియ్యండి. ఇల్లా వచ్చి మీరు కూడా, అల్లరి చెయ్యకుండా కూర్చోండి.

...............?

ఈ ప్రక్క ఊరుపిల్లలే. రక్షపాలెం వాళ్లు.

...............!

అదీ వరస, చూశారా ? వీళ్ళకి 'చాత్రం' చెప్పాలట నేను. అప్పుడప్పుడు నాకు కథలు చెప్పడంతప్ప నాకు పనేముంది.

...............

మంచివాడవే, నీవూ కలిశావూ వాళ్లతో. చదువుకుంటున్న వాడవు. నువ్వు చెప్పు ఏదైనా కథ. నేను వింటాను. అదిగో మీ నాన్నగారు వస్తున్నారుకూడాను.

...............

కొంగుందయ్యా వరస! ఇహాను నీవుకూడా చెప్పమంటే, కాదనేదెల్లా నేను. సరే. అల్లాగైతే వినండి. నీవి ప్రాంతానికి క్రొత్త మరి. ఇక్కడ మంచీ చెడ్డా చెబుతాను.

నాకూ కొంచెంకాలక్షేపంగా ఉంటుంది. ముందరి రోజుల్లో అంటే, ఈ సత్రం వచ్చే వాళ్ళతో పోయే వాళ్ళతో నిండుగా వుండేది. ఇప్పుడు చంద్రాయి కాలువ ప్రక్క నుంచి రహదారి వుండటి. ఊళ్ళో మ్రాకలంద రికీ సైకిళ్లూ, సైకిల్ రిక్షాలు గ్రామాల్లో వచ్చేస్తున్నాయి. ఆ రోజుల్లో ప్రయాణం అంటే, అదొకపని. రెండెడ్లబండి కట్టాలి, లేదా కాలినడక. ఇప్పుడు ఏదో పెద్దతనంగా, మీ నాన్నగారు, బస్తీ సేమనుకి రెండెడ్లబండి కంటేరు గాని, ఈ రోజుల్లో ఎవ్వరు వాడుతున్నారు, ఈ బండ్లు సాధారణంగా.

ఈ ప్రాంతంఅంతా, కనిచూపుమేర, ఎక్కడా చెట్టు చేమ ఉండేదికాదుగదూ. కొండలు కట్టేసేవారా. ఈ చెరువులూ బావులూ తర్వాతరి పుట్టుకొచ్చినాయి గాని, దేశం ఎండిపోయిఉండేది. చైత్రవైశాఖాల్లో నిప్పులుకురిసేవంటే నమ్మండి. మంచినీళ్ళు కుండెడుకి మైళ్ళు ఈ చుట్టుపట్ల. వాడుకకి మరి, పశువులు త్రాగడానికీ, ఒక్క కుంట. రాత్రుళ్ళంతా, బెలబీటల్లోనించి— అవతల నల్లరేవ నేమో—గాలులు నిప్పులు చిమ్ముతుంటూ వచ్చేవి. దివారాత్రులూ, తడిగుడ్డలు మీద వేసుకుంటూ, జనం కాలక్షేపం చేసేవారు, మంచినీళ్ళకి, రెండు మైళ్ళు. చంద్రాయపాలెం నూతివి. అవలా వడగడ్డలు తట్టుకుంటే ఈ వేళ ఎండ దిగుతుందాఫు, అబ్బాయి.

ఆ. ఆ, మీ ఇష్టం బంగారంగాను. కథ మొదలెడుతున్నాను ఇహాను.

సరి, అప్పూరి షావుకారుగారిపేరు రథాంగపాణి. ఈ రామగిరి పాడు బస్తీ కాపరం. పరమలోభి. ఉండడానికి మాత్రం ఒక లోగిలి. ఏం లాభం, సుఖంగా బతికి ఎరగడు కదా. కడీవ్యాపారం, మహా కొంకరాని కొయ్య. ఫోలా తెచ్చి చెప్పినా, కడీలో ఒక చిల్లు గవ్వ అయినా వదలడు. పిల్లాజెల్లా పనులు పడి అయినా కడీలు చెల్లించాల్సిందే. దయాదాక్షిణ్యాలు, దానధర్మాలు, హోమాలు,





తీసేశేవు ఓసారి చలమయ్య పీఠభాగంతిం కట్టించి దండా అడిగితే, 'ఏపద్దులో వ్రాసి ఇమ్మన్నారయ్యా' అన్నాడుట ఇవ్వకే లేగు సుమా ఆఖరికి రానురాను, ఈచుట్టు పట్ల టీకాపాటాకి మనిషి, సింహ స్వప్నంగా తయారయాడు

కీనాయన సుమాస్తాని ఆరోజుల్లో. నేను వూరువచ్చిన కొత్తలో, నాటకాలు నా జీవనోపాధి నేటికి వుండవచ్చు రేపు వుండక పోవచ్చునని నాకు ఆయన నచ్చచెప్పారు... నీవాళ్ళందువాతో ఏం వినుగాపుంటావు గాని, వినకంగ్ర తెచ్చి ఇస్తానుండు మారోజుల్లో ఈ ప్రాంతమంతా, ఎంత దౌర్భాగ్యంగా వుండేదంటే, ఇంత పరమతినుడూ రథాంగపాణి గారికి ఓనాడు జాలిపడిపోయారు ఓహా ఎందర్భంలో. పొలంలోకి వెళ్ళాం, ఆయనా నేనూ ఓనాడు కళ్ళముంగు ఒక గిత్త వీపుమీద జోరీగల్ని తోకతో కొట్టుకుంటోంది. అదిపోవు ఒపట్టాన. అదూసె అటూ ఇటూ పిచ్చిపట్టినట్టు పరిగెడుతోంది "ఎక్కడైనా ఒక్క చెట్టు పొద్దయినా ఆఖరుకి ఒక్క రాయి అయినా లేదు. చూచారూ, సుబ్బన్న గారూ. దానికి వీపు అని రాసుకోడానికి చెయ్యి లేదు, నోరూ లేదు" అన్నారు రథాంగపాణి గారు

అల్లా అంటే జ్ఞాపకం వచ్చింది. వెర్రిగంగి ఈ వూరు వచ్చిందికూడాను దానికి వెర్రిగిర్రి ఏమీ లేదు సుమండీ ఎల్లా వచ్చిందో ఆపేరు మాత్రం వచ్చింది దానికి. ఆరుమైళ్ళ అవతల వున్న పల్లె, దానిది. తల్లీ తండ్రీ పోయారుట. బ్రతుకుదెరువు లేకపోయింది దానికి రెండు చేతులూ లేవు భుజాలతగువాత నాలుగు మూర, మొండికొయ్యలాగుండేవి చేతులు అంటే భుజానికి ఒక జోలి తగిలించి ఉండేది అందులో ఒక గంటెకూడా వుండేది అదిభోంచెయ్య దానికి భిక్షానికి వచ్చింది. "ఉప్పుతింటమూ లోనూ విద్యాభివించినవాడా" అని పాడసం మొందలెట్టింది. అంటే ఉక్కుస్తంభమూ లోనూ ఉద్భవించినవాడా, అన్నమాటయ్యా...



## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, మీ సరియైన దర్శనుగురించిన్ని మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము పొందుటకు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేనయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.


# ఎండమావులు

"పుట్టకతో నే వచ్చిందా, మధ్యన కలిగిందా ఈ అనర్థకం?" అన్నారు రథాంగపాణి గారు.

"పుట్టినప్పటినుంచీ ఇంతేనండి నేను" అంది గంగి. "అసలు బాబయ్యగారూ, ఇది మా అయ్యనించే వచ్చిందంట. మాయయ్య చద్దన్నం మూట్లూ గట్రా గద్ద లెత్తుకుపోయేయంట. ఒకనాడు దుబ్బ పక్కంగా ఒక గద్దపిల్ల కనిపించిందంటే, మా అయ్య ఎనిక పీటుగా యెల్లి, దాన్ని పట్టుకొని, రెక్కలెత్త కర్రిసేసాడంటుంది. మాయమ్మ దెబ్బలాడింతంటకూడా, మాయయ్య ఇనగే... అప్పుడు నేను మాయమ్మ కడుపుల నుండానంట. అప్పటాలనుంచీ, గిట్టా పుట్టకొచ్చానంటుండి" అంది.

"మరి నీ బ్రతుకు కెల్లాగే?" అంది రథాంగపాణిగారి భార్య శేషమ్మగారు.

"మా రాజులు ధర్మం చేత్తానే ఉండారండి. మూలాగా కడవో నోళ్ళకి గాపనీ, గీపనీ కొత్త చేత్తాను. ఆయమ్మ ఈయమ్మ తల కాయ గట్రా దువ్వి మడేత్తారు."

"నీవల్ల జరిగే పనులేముంటాయి, పాపం?" అంది ఆవిడ.


"అదేం? కొల్లున్నాయిగండా" అంది గంగి.

ఇహ చేసి చూపించి, అబ్బాయిలూ— మీరు నమ్మలేరు. కాలివేళ్ళతో బియ్యం చెరిగి బాగుచేసింది. ఏది చాకచక్యమనీ! ఎంచురుకుపనీ! కాళ్ళ వేళ్ళమధ్య ఒక పుల్ల పుచ్చుకుని, మనం చేతులతో చేసే పనులన్నీ చేసేది. అందరం నిశ్చేష్టితులమైపోయాం.

ఇహను నాటినించీ, శేషమ్మగారు ఒక పూట దానికి భోజనం పెడుతూండేవారు. వాళ్ళ వీధి అరుగు దాని మకాం. సాయంత్రం ప్రక్క పల్లెలకి బస్తీలోనూ తెలిసిన ఇండ్లకి, అత్తయపాత్రకి వెళ్ళడం తప్ప దానికి వేరే పనిలేదు.

శేషమ్మగారు పూర్వకాలపు ఇల్లాలాయె. మంచన్నా చెడ్డన్నా ప్రపంచంలో ఆయనే, అనేవారు. ఈయనికి వేపకాయంత వెర్రి కూడా వుందని నిశ్చయించారు, ఇరుగూ పొరుగూ. అసలు చలమయ్యకి కోపతాపాలు పుట్టుకు రావడానికి, ఈ పిచ్చి ధర్మం కూడా ఒక బలీయమైన కారణమై ఊర్కుంది. చుట్టుపట్లవున్న మనలాటివాళ్ళ నోళ్ళుకొట్టి, ఏ ఊరుదో, ఆ మొండి దానికి ధర్మం చేస్తావున్నాడయ్యా" అన్నాడు చలమయ్య, నలుగురిలోనూ, ఓనాడు.

ఆ మాటకొస్తే, చలమయ్య మట్టుకు ఘనుడా ఏమిటి? అతనూ ఉన్నదాంతో వడ్డీ వ్యాపారం చేసి కొద్దో గొప్పో సంపాదిం

వాడు స్వగ్రామంలో. ఎంలాభం? జూదం వగైరా వ్యసనాలు నేర్చాడు. వచ్చింది కాస్తా అయిపోతూంటేది. కులవృత్తి వ్యాసంగం చేసినా తద్వారా వచ్చే తృణమో పణమో, అతని ఖర్చుకే వచ్చేదిగాదు. ఏదో అతని అన్నగారు పెద్ద తలగా కాపాడే వాడు కుటుంబాన్ని. గ్రామంలో నాటకాలు నేర్పడం, వేషాలు వేయించడం, సరదా అతనికి. కర్రసామూ అదీ తెలుసు లెండి. తాళింఖానా ఒకటి ఏర్పాటు చేశాడు. కసరత్తు, కుస్తీలూ, కర్రవాళ్ళకి నేర్పటం, ఇత్యాది నిత్యకృత్యాలతో, అతని జీవితం గడుస్తూంటేది. చెప్పవచ్చిందేమిటంటే ఇతనికి సావుకారుగారికీ, చుక్కెదురు.

కారణాలు లేకపోలేదనుకోండి.

చెలమయ్య అన్నగారిని ఎప్పుడో ఒకటి రెండుసార్లు కుక్క కరిచిందట. ఓనాడు అల్లా కరిచిన ఒక కుక్కని, చెలమయ్య చేతి క్రిందవున్న కుర్రాళ్లంతా బానా కర్రలు పట్టుకుని, వాళ్ళ రాళ్ళపాలెంనించి తరుముకొచ్చారట. ఆ కుక్క బస్తీ వేపు పట్టించింది తిన్నగా, రథాంగపాణిగారి చావిట్లోకి పరుగెట్టింది. ఇక నది తోటేదానికి. అసలు రథాంగపాణిగారి చావిడి—ఊళ్లో కుక్కలకి ఆశ్రయంలెండి. ఈ మునిసిపాలిటీ బండి వస్తుంది చూసిండీ—కుక్కల్ని పట్టుకుని చంపెయ్యడానికి—ఆ బండిని ఎంత దూరాన్న చూచినాసరే, ఒక్కొక్క కుక్కలూ, ఒక్క పరుగున, ఆయన చావిట్లోకివచ్చి పడేవి. ఆ సమయంలో, ఆయన సాక్షాత్ శిబిచక్రవర్తి. మునిసిపాలిటీ వాళ్ళని నానా తిట్టిం చేసేవారు. మందవండి, చెడ్డవండి ఆయనకి ఇదొక వ్యగ్ర. సరి ఇహ ఈ యువక సైన్యం, అంత క్రితం ఎవరెవర్ని కరిచిన కుక్కలన్నిటి మీద వున్న కక్షా అంతా, ఈ కుక్కని చంపి, తీర్చుకుందామన్నట్టుగా అక్కడికి వచ్చి పడ్డారు కాని అది సాగలే.. రథాంగపాణిగారు మరోకసారి దోషి అయ్యారు—చలమయ్య దృష్టిలో; తద్వారా యువకుల దృష్టిలోనూ.

ఆ యేడు దీపావళి వచ్చింది. ఏదో ఆనాడు దానవత్వం అడుగంటి దైవత్వం వృద్ధిలో వుంటుంది అని పెద్దలంటారుగదా—సూత్రప్రాయంగానో, ఎల్లాగో—ఒక్కొక్కసారి, పరిస్థితులు ఎదురు తిరుగుతాయి. చూస్తూనే వుంటాంగదా.

ప్రక్కింటి వారు బాణాసంచా చేసుకుంటున్నారని సావుకారుగారి అబ్బాయి పోరెట్టేడు. అందుకని ఆయన బాణాసంచా ఇంట్లో కట్టిస్తున్నాడు. సరదాగా ఓనాడు ఆయనే కట్టడానికి ఆరంభించాడు. గ్రహచారం బాగుండక పోతే కర్రపామై కరిచిందని ఆ మందు సామాను కాస్తా తనచేతిలో పేలిపోయింది. ప్రక్కనే ఉన్న తన ఒక్క కుమారుడూ పోయాడు. వెంటనే ఆయన్ని ఆస్పత్రిలో చేర్చాం.'

"పిడి పిసినిగొట్టుతనం అధ్వాన్నంగాను" అంది లోకం.

రథాంగపాణిగారికి, రెండు ముంజేతులూ, పనికిరాకుండా పోయాయి. వంగవు. ఉపయోగంలేవు. అల్లాగే కొయ్యబారిన చేతులతో. తిరిగి తన తివాకిలి ఎక్కారు.

రోగులైనా, భోగులైనా, వాళ్ళ వాళ్ళ కర్మానుసారంగా జీవితయాత్ర గడపవలసిందేగదా నాయనా. ఆయన అల్లాగే 'మొండిగా' బ్రతుకుతూవచ్చారు.

ఇహ నది మొదలయ్యా. కుటుంబం క్షీణించడానికి. వ్యాపారం మారు మొహం పెట్టింది. ఎల్లాపోయిందో కర్పూరంలా అరిపోతూవచ్చింది ఆస్తి. తిరిగి పుంజుకోడానికి భగీరథప్రయత్నాలు చేశారు. ఊహు. లాభం లేకపోయింది. బంధువర్గమా అంటే 'ఏనుగ పడితే ఏనుగే లేవాలి—" గాని అన్నారు. ఇక నిల్చినవల్లా పల్లెటూళ్ళలో వున్న వడ్డీ వ్యాపారాలే—అదైనా కొద్దికొద్ది మొత్తాలే

ఆ వేసవికి ఎండలు మరీవిపరీతమయినాయి. ఊళ్లలో ఎండలు పరిగెట్టేవి. విధిలేక పగలు, కాలినడకను ప్రయాణం చేసేవాళ్ళు. ఎంతో మంది శోషకొట్టేవారు. ఒకళ్ళిద్దరు పోయారుకూడాను మధ్యదార్లలో మంచినీళ్ళకల్లాడుతూ.

ఉన్నట్టుండి రథాంగపాణిగారు "రెండు చలివేంద్రాలు కట్టించండి, సుబ్బన్నగారూ" అన్నారు నాతో.

నాకుమారుడూ నేనూ, ఆ చలివేంద్రాలు చూస్తూవచ్చాం మాకూ భత్యాలు ఏర్పాటు చేశారనుకోండి ఎందుకు చెబుతారు, రాత్రి తెల్లవార్లూ 2 మైళ్ళూవెళ్ళి, కావిళ్ళతో నీళ్ళు చేరవేసేవాళ్ళం, మా అబ్బాయీ, నేనున్నూ. పగలంతా, వచ్చేపోయే బాటసార్లకి లోటాలతో అనీళ్ళు పొయ్యడం, ఆ మాపటి వేసవి వెళ్ళేవరకూ.

అంటే ఊరికే నీళ్ళు పోసివాళ్ళంగాదు లెండి. గిద్దెడునీళ్ళు కానీకి అమ్ముతున్నారు రథాంగపాణిగారు.

ప్రాణం పోతున్నాంటే కానీ ఇవ్వక తప్పుతుందా, మంచినీళ్ళకి. అల్లాగే కొనుక్కుని త్రాగేవారు, జనం.

"చెయ్యి కాలూ తిన్నగా వున్నన్నాళ్లూ, వడ్డీలకి, వడ్డీలు కట్టి కొంపలార్పేది చాలలేదయ్యా. ప్రాణాలు చేత పట్టుకుని గుక్కెడు మంచినీళ్ళడిగితే కానీ డబ్బుకిగాని పొయ్యరట. భగవంతుడిచ్చిన నీళ్లు కూడా అమ్ముకుంటున్నాడయ్యా, పాపాత్ముడు" అన్నాడు చలమయ్య. పెద్దల ఎదురుంగా.

"ఈ డబ్బు నిల్చేనా?" అన్నారు పెద్దలు.




ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు
మెసర్సు సీతారామాంజనేయ స్టోర్సు ఏజెన్సీ
విజయవాడ, సికిందరాబాదు.

ఒక కప్పు
కమ్మని ఆంధ్రాకాఫీ త్రాగండి


దాని రుచి, సువాసనలు మీలో ఎంతో చురుకును పుట్టించి మీకు మిక్కిలి తృప్తిని కలుగజేయును.

ఆంధ్రాకాఫీ ఇండస్ట్రీ
H. O: 2 వ లైను బ్రాడీపేట,
గుంటూరు-2.

అందమునకు
ఆరోగ్యమునకు
వసంత్
సబ్బులు




వసంత్ సోప్ వర్క్సు లిమిటెడ్,
వసంత్ నగర్ & మదరాసు.


# ★ ఎండమావులు ★

"ఏం కట్టుకుపోతాడు?" అన్నారు విన్నవాళ్లు.

చుట్టూ గ్రామాలవాళ్లూ, వెయ్యినోళ్ల ఆయన్ని పెట్టని శాపనార్థాలు లేవు.

సావుకారుగారు ఇవన్నీ పెడచెవిని పెట్టారు. సంవత్సరాలు తిరుగుతుండేవి. ప్రతి చైత్ర వైశాఖాల్లోనూ, మామంచినీళ్ల వ్యాపారం మహోఉధృతంగా సాగుతూనే వుండేది. ఇచ్చే శక్తిలేనివాళ్ళు అడిగినా ఇవ్వలేడు. ఉన్నవాళ్లవద్ద గోళ్ళూడగొట్టి వసూళ్లు చెయ్యమన్నారు మమ్మల్ని.

పైగా, ఆయన హుకుంమీదనే, రాను రాను, బాటసార్లు హుందాతనాన్ని బట్టీ, చేతిలో పైకాన్నిబట్టీ, గిద్దెడునీళ్లూ, కానీ నించీ, ఒక అణా రెండణాలుకూడా అయ్యేవి. అంటే బస్తీనించీ ధాన్యం అదీ అమ్మి తిరిగి వస్తూంటారు చూడండి. వాళ్ళవద్ద కాసులు మెదులుతూండేవి. వాళ్లకోసర మంచినీళ్ళు.

అల్లా తిరిగి వస్తూంటేనేగా చలమయ్య అన్నగార్కి అల్లాఅయింది. ఆవేళ, ఆవిడాదికి చలివింద్రలు ఇక ఎత్తేస్తున్నాం. మా వాడూ నేనూ కాగులన్నీ కడుగుతున్నాం. చలివింద్రబయట అంతా నీళ్లు మడుగుగా ఉన్నాయి, చలివింద్రలదగ్గర బండ్లు ఆపారు. ఎప్పటిలాగు, ఆకుంపులో వున్న చలమయ్య అన్నగారు ఆనీళ్ళు చూడంగానే పిచ్చికుక్కల్లే వెర్రికేకలెయ్యడం మొదలెట్టాడు. అతన్ని లోగడ కుక్క కరిచింది చూడండి. వాట్లల్లో దేనికైనా పిచ్చిచిహ్నాలు వుండివుంటే, ఆకాటుతిన్న మనిషికి అదిలోపలే ఎక్కువవుతూ వుంటుందాయె. ఎప్పుడో ఒకసారి ప్రకోపించక మానదు. అది ఎల్లాగూ ప్రాణానికిముప్పే. అంతవరకూ వచ్చాక బ్రతకనివ్వరుగదా. దాహంమీదట నీళ్ళుచూస్తే, వెంటనే ఎక్కువవుతుంది, పోతారుకూడాను.

సరి, ఇంక చెప్పేదేముంది. అన్నగారు కాస్తా పోవడం చలమయ్యకి అగ్గిలో ఆజ్యం పోసినట్టయింది.

"ఆదిక్కుమాలిన చలివింద్రలు అక్కడ చావకపోతే, మా అన్న కంటో ఆనీళ్ళు పడవుగదా. ఈ రథాంగపాణియ్యా, ఆకరికి మాఅన్ననికూడా మింగేశాడయ్యా బాబూ" అని ఏడ్చాడు.

ఈ ప్రచారంలో ఊళ్ళో సగంమందికి పైగా చలమయ్య ప్రక్కనే చేరారు. అందరూ కొద్దో గొప్పో సావుకారుగారికి బాకీ ఉన్నవాళ్ళేగా. అందులో చలమయ్యకూడా ఋణాన్నపడ్డవాడేనాయె. ఇల్లూ వాకిలీ రథాంగపాణిదగ్గరే తనఖా వుంది గదా.

అతనికేగాదు, ఆచుట్టుపట్ల అందరికీ అల్లాగే గడవడం కష్టం అయిపోయింది. మరీ ఆమరుసంవత్సరం బీదాసాదా ఆకళ్లతో మాడారు. ఆమంటకొద్దీ అక్కడక్కడా, పల్లాల్లో ఉన్న ఎండిపోయిన జమ్ము అంతటికీ నిప్పంటించారు. ఎర్రగా ఆకాశం ఎత్తునా మంటలు లేచినాయి-అన్నట్టూ నువ్వు చూచేఉంటావు, ఆమంటలకి ఆ సుమారున పైన మబ్బులుకూడా ఎర్రబారిపోతాయి. అటూ ఇటూ కొన్నిమైళ్లు ఆఎర్రటి మబ్బులు కనబడుతాయి. రథాంగపాణిగారు బస్తీలో తన మేడమీదనించీ చూచారు. జనం వాడుకోడానికీ గొడ్లు త్రాగడానికీ ఉన్న ఆ ఒక్కమడుగులో నీళ్లతోనూ కూలీలనిపెట్టి ఆర్పించడానికి ప్రయత్నించారు.

జనం దుబ్బులికి నిప్పంటించడం ఎందుకో తెలుసా? అగ్ని వేడికి తట్టుకోలేక జమ్ముల మొదళ్ళలో తలదాచుకున్న తాబేళ్లు అన్నీ బయటికి పారిపోయివస్తాయి. వాట్ని పట్టి అమ్ముతారు. అది జీవనోపాధి.

రథాంగపాణిగారు ఆమంట లార్పించబోయేవరకూ ఈజనానికి కడుపులు భగ్గుమన్నాయి.

"అదిగో మానోటిదగ్గరకూడు తీశాడురా" అని కొందరూ. "ఇప్పుడు హారహార అన్నా ఒక్క నీటిబొట్టు అందుబాట్లో లేదుగదా!" అని కొందరూ "అమ్మ పెట్టాపెట్టదు, అడుక్కుతినా నివ్వదు" అని కొందరూ, అనేశారు.

"తాగే నీళ్ళమ్మి డబ్బుగణించే కటిక పాపాత్ముణ్ణి కలియుగంకనక మోస్తావుంది" అన్నాడు చలమయ్య.

దానికి మరుసటి వేసవిలో, ఆప్రాంతం అంతా, ఏపుణ్యాత్ములో బావులు త్రవ్వించడం ఆరంభించారు. ఒక పెద్ద చెరువుకూడా త్రవ్విస్తున్నారు. ఉప్పరమంగన్న ముఠావాళ్ళంతా, మంటగాడ్పుల్లో చెమటలోడ్చి మరీ త్రవ్వుతున్నారు. మంగన్న యీ ధర్మకార్యాలన్నీ కంట్రాక్టుపుచ్చుకుని చేయిస్తున్నాడు. చుట్టుపట్లంతా పుకారుపుట్టింది.

జనం అందరికీ పండగచేసుకున్నట్టుగా అనిపించింది రథాంగపాణిగారి ఆటలిక సాగవు. ఇన్నాళ్లూ ఆడిందాట, పాడింది పాటాను. ఈయేటినుంచీ, ఆ పాపపు సంపాదన ఆగిపోవల్సిందే. వీలుంటే రెండేసి పంటలు పండించుతాం. ఇంక ఈరత్తియ్యదగ్గర అప్పులకిపోతామా సప్పులకిపోతామా అనుకున్నారందరూ.

(47-వ పేజీ చూడండి)


777 Maltine
SRI GANESHRAMS BRAND
MILKFOOD BEVERAGE
మాల్ టైన్
(క్షీర పానీయము)
వేడినీటిలో కలిపి, త్రాగండి.
పంచదార, పాలు అనవసరం.
శ్రీ గణేశ్ రాం & కో, మద్రాసు-1.
ప్రతిచోట స్టాకిస్టులు కావలెను.

RATNAMS 'N'-OIL.
అంగవరములు బలహీనత చెంది, చిన్న దైనచో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం|| ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.
డాక్టర్ రత్నంసన్స్, (Estd 1904)
మలకపేటబిల్డింగ్స్, ఆజంపూరామార్కెట్ వద్ద, హైద్రాబాద్ (దక్కన్) 2 A.P.

పెరీరా వారి
షీమార్
కుటుంబానికంతా
ఉపయోగపడు దగ్గు నివారిణి
అన్ని షాపులలోనూ దొరకును
వ్యాపార వివరములకు వ్రాయండి
విల్ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లి.
మద్రాసు-7
5276

# ★ జీవనరాగం ★

(23-వ పేజీ తరువాయి)

సుగాలీలు చెప్పిన ప్రకారం ఆమరునాడు సాయంకాలం రఘూ సిద్ధంగా ఉన్నాడు. అతని మనస్సులో అప్పుడు రజని అందెలు సందడిస్తున్నాయి. దేవుడుచెట్టుతొర్రలో దీపం మినుకుమినుకుమంటున్నది. రజని తెల్లపావురం మిలమిలచూసి చేతివేళ్లు రెక్కకట్టున్నది. కెంపులవంటి రేగుపళ్ల వగరు తీపి అనుభవంలోకి వచ్చినట్లున్నది. మళ్ళీ అతను చెట్టుమొదట పాటకచేరీచేసినట్లున్నది. తన ఊహాలోకంలో నాగకన్యలా మళ్ళీ రజని దూరినట్లున్నది. సూర్యుడు మళ్ళీ మునుపంత అందంగాను పసుపటి కొండపై నడుంవాలుస్తున్నాడు. తాను కూర్చున్న కుటీరం తన ఊహాగానంతో పాటు ఉత్తుంగవీధిలో విమానమై ఎగిరిపోతున్నట్లు చిత్రానుభూతులు పొందుతున్నాడు రఘూ.

కొంతసేపటికి సుగాలీవీరులు అయిదారుగురు వచ్చారు. 'వెంకన్నా' పిలచాడు రఘూ, 'మరి...బాబూ' అంటూ దొడ్లోనుంచి వెంకన్న వచ్చాడు. 'ఓహో వచ్చారా వీరులు' అన్నాడు నవ్వుతూ.

'ఏం సిద్ధంగా ఉన్నావా పెళ్లి దానికి' ఆ పోతురంగంపై రాజులా కూర్చున్న రఘూతో ఎకిరిస్తూ అడిగాడు వెంకన్న.

'మీరు వాళ్లతో వెళుతూ ఉండండి. నేను పనిపాటలు చూసుకుని ఓ పొద్దువేళకు చేరుకుంటా. నడిజాము దాటింతర్వాతకదా పెళ్లి' అన్నాడు వెంకన్న.

'అదేమిటి వెంకన్నా నాకవన్నీ ఏం తెలీదు. ఆచారాలు కల్పించడమూ అవీని– నన్ను పురోహితుణ్ణి చేశారుకదా వీళ్లు– నువ్వులేకపోతే నాకంతా అయోమయం– నువ్వప్పుడో వస్తే కుదరదు' అన్నాడు రఘూ గారాంగా మారాంగా వెంకన్నవైపు చూసి.

'నేను ముందే వస్తానుగా, తెలిసి ఉంటాను. మీ వెనకాల రానా!' అంటూ వీరులను తోడుగా యిచ్చి పంపేడు వెంకన్న. 'నడువోరా మనం పోదాం' అన్న వీరులతో సంకోచం లేకుండా అడుగేశాడు రఘూ.

రఘూ గూడెంలో తిరిగి ప్రవేశించాడు. దేవుడు చెట్టువద్దగర మోకరిల్లుతుండగా వెనకాల పెద్దపెట్టున ఏడుపులు వినిపించాయి. ఎవరో ఇద్దరు సుగాలీ పాపిడీలు ముసుగులతో ముఖాలు కప్పుకొని హృదయ విదారకంగా ఏడుస్తున్నారు. రఘూ మనస్సు వికలమైంది. ఆలోచన వెగటైంది. ప్రక్కన వీరుడు చెప్పాడు. చాలాకాలం తర్వాత పెళ్లికి వస్తున్న ఆడపడుచును కలుసుకున్నందున అలా ఏడుస్తున్నారని. రఘూగారికి విలాపం కద. కానీ ఇది విపరీతమనిపించింది. సుగాలీల ఆచారాలు కొన్ని విలక్షణంగా ఉంటాయి. చాలాకాలం తర్వాత కలుసుకుంటే ఆనందసూచకంగా ఏడుస్తారు సుగాలీలు. అది వాళ్ళకు శుభసూచకం–తనకు కాదు అనుకున్నాడు.

తనకై ఏర్పరచిన కుటీరంవద్దకు పోగానే నాయకుడు ఎదురువచ్చి కుశలప్రశ్న వేశాడు. 'రాజులు ఏమంటున్నా'రని అడిగాడు రఘూ. 'ఏమంటారు దొరా. ఈ పెళ్లి చేయిస్తున్నందుకు సంబరపడుతుండు. నిన్ను మా మెచ్చుకుంటుండు' అన్నాడు. అలా అనడంలో తనకు తనూ సమాధానం చెప్పుకున్నాడు. రఘూకు చెప్పాడు నాయకుడు. తనకు వచ్చిన జవాబుకు నవ్వాడు రఘు. 'ఇంతకూ పెళ్లికూతురు ఎవరు' అన్నాడు రఘూ. వాళ్ళ మామకూతురేననీ, ఈడూ జోడైనదనీ కూనపులివంటి పౌరుషం గలదనీ, చిన్ననాడే కలసిన మనసని చెప్పాడు నాయకుడు. అంతకుమించి నాయకుడు చెప్పిందల్లా పెళ్ళిజరిగే పద్ధతి. వాళ్ల ఆచారంప్రకారం రాత్రులందు పెళ్లిళ్లు చేసుకుంటారని నాయకుడు చెప్పాడు. కృష్ణపక్షపు రాత్రుల్లో సామాన్యంగా వాళ్ల పెళ్లిళ్లు జరుగుతాయి. వధూవరులను ఎదురుబదురుగా నిలబెట్టి వరుడి ఎడమచేయికి, వధువు కుడిచేయి కలిపి సూత్రం కట్టేస్తారని, అందుకు అదృష్టవంతుడూ పెద్దవాడు అయిన కులంలో పెద్దమనిషిని పిలచి పౌరోహిత్యం జరిపిస్తారని చెప్పాడు నాయకుడు. అలా సూత్రం కట్టే పురోహితుడికి పన్ను ఒక్కటి ఊడకుండా ఉండాలి. తల నెరవకూడదు. సూత్రం కట్టిన తరువాత వధూవరుల మధ్య తెర తొలగిస్తారని – ఇలా ఆచారాలు ఏకరువుపెట్టాడు నాయకుడు. కులంలో పెద్దకాకపోయినా గొప్పమనసుగల దొర కావున అయ్యవారుగా పిలిచినట్లు రఘూకు నాయకుడు వెల్లడించాడు. తన కది విశేష గౌరవంగా భావించాడు రఘూ.

చీకటి ముసిరిపోయి. అక్కడక్కడ దివిటీలు వెలిగాయి. నాడు తాను పాటపాడిన చోట పెళ్లిసంబరాల ఏర్పాట్లు జరుగుతున్నాయి. రఘూ పెళ్లయ్యేవరకూ భోజనం చేయకూడదు! పళ్లూ ఫలాలు తిన్నాడు సాయంగా తనకు తోడుగా కూర్చున్న సుగాలీవీరులతో కులాసాగా కబుర్లు చెబుతూ.

(సశేషం)

# ★ ఎండమావులు ★

(28-వ పేజీ తరువాయి)

ఇక ఆ నెలలో చలమయ్య రథాంగపాణిగారివద్ద. తీసినఅప్పుకి కోర్టు వాయిదాలు దగ్గర బడ్డాయి.

చెరువులు తవ్వించే ధర్మాత్ముల చెయ్యి ఖాళీగా పోతూంది. ఒక సత్రం కూడా కట్టించారు. అక్కడక్కడా కట్టకూడా పోశారు. ఇప్పుడు రథాంగపాణిగారిని బాహాటంగానే తిట్టడం మొదలెట్టారు జనం. ఉచితంగా గంగ తెప్పిస్తూంటే ఊరిబావిదగ్గర మంచినీళ్లు ఎవ్వరు కొంటారయ్యా, అతని అవసరం మనకేమిటి అని మురిసిపోయారు.

చలమయ్య యావత్తు ఆస్తీ వేలంవేయడానికి కోర్టు నిశ్చయించింది. వేలంరోజులు దగ్గరబడ్డాయి.

"చీమా గామా పిల్లలతో, ఎవ్వరిపంచనుంటాడు పాపం ఈ రత్తియ్య ననిషేనా అంట?" అన్నారు ఇరుగు పొరుగు వాళ్లంత.

"ఉన్న కాస్త కొంపనీ ఇకమీదట రెండు పంటలు పండించుకు బ్రతుకుదామని ఆశపడ్డాను. పిల్లలనోటికాస్త కూడు తీసి వేలంవేస్తున్నాడు. ఉండడానికి నీడే లేపోతే, ఇంకేం పండిస్తాను," అన్నాడు ఉసూరుమంటూ ఊరువాళ్లతో.

"పుట్టేవాళ్లు పుడుతూ, పెరిగేవాళ్లు పెళ్లిళ్లకి అందుకోగా కొడుకూ కోడ్లూ లేకుండాపోయారు." అన్నారు అమ్మలక్కలు.

"నా అనేవాళ్లు లేరుగదా, తనతిసనంతరం ఎల్లా దిపాలార్పని గణించినది ఎవ్వరికి తెలుసాదూ అంట" అన్నారు మునసబుగారు.

"ఆఁ! ఎవ్వరికి పెట్టేదేముంది. గనా పెట్టి.. డబ్బుచేదా!" అన్నారు కర్ణంగారు.

"ఆఁ! ఏం కట్టుకుపోతాడు తెగుండి" అన్నాడు ఊరువెట్టి.

అరెరె, ఎక్కి గిచ్చుబోయి ఎల్లకిలా బడ్డాడురా కర్రసామూ, కత్తిసామూ నేర్చిన చలమయ్యగారు చివరికి మొండాడి చేతుల్లో ఇరుక్కుపోయాడే" అని ఎగతాళి చేశారు, తాలింఖానాలో చేరలేని కుర్రాళ్లంతా.

"ఇక వీడు ఉంటే ఏం, చస్తే ఏం. ఇక

మొదట ఊడి పెట్టుబళ్లూ వద్దు అపావపు నీళ్ళూ వద్దు గందా. దేశం అంతా వద్దుగా ఉంటాది గదా. ఈడిదా చ్చిన్నం ఎందుకురా మనకి" అన్నారు తాలింఖానాలో జనాభా.

"చూశా కంటి. లేపు పొద్దున్న ఎవ్వరి గతైనా అంతేగందా!" అన్నారు కాకి ఉన్న వాళ్ళంతా.

ఊళ్ళో పార్టీలు పడ్డాయి. గుంపులు గుంపులుగా చేరి ఆలోచించారు. ద్వేషాలు ప్రబలి మించాయి.

తాలింఖానాలో యువకులందరూ ఉత్తర ప్రజ్ఞలు కొట్టారు. వేలంరోజులు మరీ దగ్గర పొవచ్చేశాయి. ద్వేషాలు విషమించాయి.

శేషమ్మగారి ఆవరణలో వున్న వెర్రిగంగి కనిపించినప్పుడల్లా పిల్లలు రాళ్లువేశారు.

అబ్బాయిలూ, అలా ఆలోచిస్తూంటాను ఒక్కొక్కప్పుడు. ఊరిదేవికి సమీపంలో ప్రతివాళ్లకి రాగద్వేషాలు అపరిమితమేమో అనిపిస్తుంది.

సరి, అలా చవలకేం గాని. ఉప్పర మంగన్నతూ, ప్రత్యేకం పనులు ముగింపుకొచ్చాయి. కోడో లేవో సంపూర్తి అయిపోతాయి. రథాంగపాణిగారి దలిదింద్రలూ, వడ్డీవ్యాపారం కూడా పడిపోయినట్టే, నిశ్చయం.

ఆనాడు నిండు అమావాస్య. మంచి ఉత్సృతంలో వుంది తాలింఖానా అంతా. చేతిలో కర్రలూ మెలితిరిగిన దండలూ, కొంచం మైకంగా కూడా వున్నారు. ఆ వేశాలకి అంతులేకపోయింది.

రథాంగపాణిగారిని ఇవాళ చంపెయ్యడానికి నిశ్చయించారు, ఆవేశ. నిదానంమీద గాళ్ళు, ఆయన ఇంటికి నిప్పెడదామని తోచింది. సరి, చలమయ్య నాయకత్వం వహించాడు. రథాంగపాణి రాక్షసుడి ఇల్లు కాలిపోతే తద్వారా, ఆ ఒక్క ప్రాణి విరగడైతే ఎంతమంది సుఖపడతారు! ఎంతమంది ఇళ్ళూ వాకిళ్ళూ చల్లగుంటాయి!

అతియపాత్రకి వెళ్ళి పర్లెనించీ, తాలింఖానా ప్రక్కగా వస్తున్న వెర్రి గంగి ఈ ఏర్పాట్లన్నీ అప్రయత్నంగా వింది. ఇక అది గోడలప్రక్కగా క్రీనీడల్ని ప్రాకి ప్రాకి తిరువాత, అడ్డత్రోవని చెవి కలకడ్డంబడి. ఒక్క పరుగున బస్తీలోకొచ్చి పడ్డది.

ఆనాటి దృశ్యాలన్నీ ఈనాడు, నాకు కళ్ళకి కట్టినట్టే ఉన్నాయి, ఇంకాను. ఆ వేళ రథాంగపాణిగారితో, నేనూ వున్నాను వారి ఇంట్లో. పద్దులు చూస్తున్నాను. రాత్రి భోజనాలయిపోయినాయి.

అసలు వాళ్ళనుకున్న దేమిటంటే కొంత మంది కిరసనాయిలు బుడ్డీ, అగ్గిపెట్టె పట్టుకుని, రథాంగపాణిగారి లోగిలి వెనకవేపు కాచుకుని ఉండేటట్టూ, చెలమయ్య ముందరి వీధితలుపు గొళ్ళెం పెట్టేటట్టూ—తలుపులు తీసుకుని లోపలినించి ఆయన పారిపోకుండాను, ఆ తరవాత కొంపకి నిప్పెట్టేట్టూను.

అబ్బాయిలూ, ఇవాళేం చెప్పమంటారు, ఆ ఘట్టం వినండి. లోపలవున్న మాకు ఒక బండరాతితో తలుపు ఎవ్వరో గుద్దుతున్నట్టూ చప్పుడు వినిపించిందండి. ఎవ్వరై ఉంటారా అని అందరం తటపటాయించాము. ఊరు నిండా విరోధులు. తలుపు తియ్యవద్దని నిశ్చయించాం.

మేమింకా నిద్రలో ఉన్నాం. లేవాలి అని గంగి ఉద్దేశం. గొంతెత్తి మమ్మల్ని పిలిస్తే, వినక వస్తున్న తాగినమూక. దాని తలకాయ బద్దలు కొడతారాయె. ఇంకేమి చెబుతుంది మూకది. దానికా చేతులు లేవాయె. అందుకని తలకాయతో, తలా తలుపులు బద్దలయేలా కొడుతూంది. మాకా సంగతి తెలియదుగా. దాని తలకాయ చిల్లుపడుతూందిగాని, మేము మాత్రం పలకేమి పలకంగా. లోపల పక్కనపేటుల్లా గప్ చిప్. అదల్లా కొడుతూనే ఉంది.

ఆఖరుకి, "భగవంతుడున్నాడు. ఒకళ్లకి నలుగురం ఉన్నాం మనం. తలుపులుతీద్దాం" అన్నారు రథాంగపాణిగారు.

నేనూ, నా వెనక ఇంట్లో అందరూ. తలుపు తీశాంగదా, గంగి! మొదలు నరికేసిన చెట్లల్లే మా కాళ్ల ముందర లోపలికి పడిపోయింది—గాధరాగా. అందరమూ ఆశ్చర్యంతో గుమ్మంలోకి మూగాం.

మా ముందర, గొళ్ళెం వెయ్యడానికి అప్పుడే వచ్చిన చలమయ్య, కంటబడకుండ పారిపోలేక పోయాడు. అల్లాగే గుమ్మంలో విగ్రహంలా నిలబడిపోయాడు.

ఒక్క క్షణంలో తెప్పరిల్లి "నువ్వెందుకున్నావు, ఈ వేళప్పుడిక్కడ?" అని మా ప్రక్కనున్న మంగన్న నడిగాడు చలమయ్య ఆశ్చర్యంగా.

"డబ్బుకోసం వచ్చాను, ఇంకెందుకు" అన్నాడతను.

"నీకేం పోయేకాలం వీడిదగ్గర అప్పు చెయ్యడానికి? ఆ కాంట్రాక్టుల్లో ఏమీ మిగల్లేదా? అంతా చేతిచమురు భాగోతమేనా?" అన్నాడు తిరిగి చలమయ్య.

"ఆడేంలేదులే. రేపో మాపో మాతమూలంతేరి పోతాయి. కాంట్రాక్టు డబ్బు అంతా, నాకు మొదటే ఇవ్వలే. ఇప్పేళ పైసలుగా ఇచ్చేస్తా నన్నారు, అందుకొచ్చా. లెక్కలు చూసుకుంటున్నాం" అన్నాడు మంగన్న.

చలమయ్య అల్లాగే నిశ్చేష్టుడై పోయాడు. మాట గొంతులోనించి పెకల్చుకొచ్చింది ఈసారి. "అయితే. నిత్య కక్ష్య చెరువులు, నూతులూ గట్రా ఎవ్వరి ధర్మం?" అన్నాడు.

"ఇంకెవ్వరయ్య. రథాంగపాణయ్యగారి ధర్మగా ఇయ్యన్నీ. నాతో ఎన్నో ఏళ్ళనించీ రహస్యంగా చెప్తానే ఉండాడు. ఊరేమను గానివని పాగలే." అన్నాడు మంగన్న.

చలమయ్య నోటమాట రాలేదు. "పైగా, పరువు వేలకొక నిలువునెత్తు రాయిపోస్తు పాతమన్నాడు, గొడ్డూ గట్రా ఊపుకోడానికి. అనుకున్నదానికంటె, ఎక్కువే అయింది నాకు కూడా. ఏమైన్నా అనుకున్నమాటకి ఎవకంటె వేళ్ళ మనిషి కాదు గనక సరిపోయింది," అని అన్నాడు మళ్ళా మంగన్న.

అమ్మవారి గుళ్లు చూసే దూరంగా తప్పించుకు తిరిగే చలమయ్య చేతులు జోడించాడు—అట్టే చూస్తూ నిదానంగా. గుమ్మందీపం వెలుగులో, అతని కళ్ళల్లో నీళ్ళు మెరిశాయి...

* * *

వన్నా నా కుటుంబాన్ని కూడా, రథాంగపాణిగారు ఉయిలునామాలో వ్రాసి పెట్టే దక్కొండి. ఈ పత్రం అయితే కట్టించిందే. ఆఖరుకి గంగినికూడా మర్చిపోలేదు ఆయన.

అదిగో పాపం, గంగి కదులుతూంది, అమ్మాయిలూ, ఇక దాన్ని లేపొయ్యండి. ఒక్కపాట పాడుతుంది, అబ్బాయిలు వింటారు.


* * *

చేతిలో పని. ఉలి సుత్తి ఉన్నాయి—ఈ కొయ్యవిగ్రహం చలమయ్య చేసిందే—రథాంగపాణి గారిది. ★


PAKCO ప్లాకో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* శాస్క్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు



మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు.

Grams: "LAMP" K. S. SHIVJI & CO., (Estd. 1903)

Phone: 3617 పోస్టు బాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1.